జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 5 | జూన్ | 2025 ◆ పేజీలు : 7



## విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ విద్యా సంస్థలో చదువే పిల్లలకు మనస్సు పెట్టి ప్రేమ పంచాలి
- మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ చూపెడుతారు
- ప్రభుత్వ సంక్షేమ, విద్యాశాఖలో పనిచేస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య పెరుగుదల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు వంట సిబ్బంది ప్రేమతో నాణ్యమైన పోషకాహారం

మిగతా 2 లో...





## నిరంతర ప్రక్రియగా....
# ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 8 కోట్ల రూపాయలతో దారేడు గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు
- పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వర్యులు పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీని వాసరెడ్డి అన్నారు.బుధవారం మంత్రివర్యులు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు.తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న

మిగతా 2 లో...



## నాకో ప్లేస్ ఇవ్వండి...
# నేనూ ఆడతా...!

- కూసుమంచి మండలం నర్సింహులగూడెంలో పొంగులేటి ఆటవిడుపు
- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి
- ఆట అనంతరం కాసేపు ఆటగాళ్లతో మాటముచ్చట..

**పాలేరు మే 04 ప్రజా జ్యోతి :** ఏరా పిల్లలు. వాలీబాల్ ఆడుతున్నట్టునారు. నాకో ప్లేస్ ఇవ్వండి. నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్యలోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా. నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని

మిగతా 2 లో...

## ఇందిరమ్మ రాజ్యంతోనే...
# సొంతింటి కలకు శ్రీకారం

- ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్4(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మరాజ్యంతోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పట్టణం లోని 1,2,3,4,17 వార్డులలో ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలంలోనే నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, నిర్మాణం కూడా శర వేగంగా సాగుతుందని తెలియజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతలు

మిగతా 2 లో...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ.
- సంతకాలు పెట్టి విధులకు గైర్హాజరైన వారికి మేమొ జారీ చేయాలని ఆదేశాలు.
- ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరాతీసిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ.



**తిరుమలాయపాలెం, జూన్ 4, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె హాజరు రికార్డులను, హాస్పిటల్లోని పలు దస్త్రాలను పరిశీలించగా సీహెచ్సీ ఇంచార్జ్ డా.బొల్లికొండ శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ విజమ్మ రికార్డుల్లో ఆన్ డ్యూటీ అని సంతకం చేశారు కానీ, ఓపీ టైం లో డ్యూటీలో ఎందుకు లేరని అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వారికి మెమో జారీ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆమె మాట్లాడుతూ..నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత

మిగతా 2 లో...

## విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి



(మొదటి పేజీ తరువాయి...)

అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రఘునాథపాలెం మండలం కోయచెలక క్రాస్ రోడ్ వద్ద ఉన్న గురుకులం (శారద కాలేజ్) లో ఖమ్మం జిల్లాలోని సాంఘీక సంక్షేమ శాఖ, విద్యాశాఖ పరిధిలో నడిచే నివాస విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నివాస పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మేలైన పోషకాహారం అందించడం సాధ్యమవుతుందని తెలిపారు.పిల్లలకు ప్రేమతో అమ్మలాంటి రుచితో భోజనం వడ్డించాలని అన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడ్డుతారని వివరించారు. మన సొంతబిడ్డల వలే ప్రభుత్వం విద్య సంస్థలో చదువుకునే పిల్లలకు ఎక్కడ రాజీపడకుండా మీ తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.వంట సిబ్బందికి శుభ్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, సమయ పాలన, భోజన నిర్వహణ వ్య వ స్థలు, ఆధునిక వంట పద్ధతులు, వంటగదిలో సామగ్రి వినియోగం, ప్రభుత్వ అమలుచేసే మెనూ ప్రణాళిక ఆహార నాణ్యతపై నియంత్రణ లాంటి పద్ధతులు పాటిస్తూ వంట సిబ్బంది తాము అందించే భోజన సేవల నాణ్యతను మరింత మెరుగుపరచగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఫుడ్ ఇన్స్పకన్ వాహనం ను కలెక్టర్ పరిశీలించి యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాకో ప్లేస్ ఇవ్వండి. నేనూ ఆడతా...!



(మొదటి పేజీ తరువాయి...)

పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని. విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

## నిరంతర ప్రక్రియగా....
# ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి...)

బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులలో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.22 వేల 500 కోట్ల రూపాయలను ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే సొంతింటి కలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి...)

చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభివృద్ధి పదవులు ముందుగా నడిపిస్తున్నారని, వారి ఆలోచనలతోనే నిరుపేదలకు లబ్ధి చెందుతూ, అభివృద్ధి చెందుతున్నారని ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నమాట ప్రకారం తూచా తప్పకుండా హామీలు అన్ని నెరవేర్చుకుంటూ ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ పేద ప్రజల దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించి తీరుతామన్నారు. అభివృద్ధి ఆయుధంగా, పేద ప్రజలకు సంక్షేమం తో ముందుకు నడుస్తామని, నియోజకవర్గంలోని ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా పరిపాలన సాగిస్తామని తెలిపారు. అనంతరం పరిచోట్ల వార్డు సభ్యులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలను ఆవిష్కరించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, దూదిపాల రాంబాబు తోట సుజనారాణి ,గఫార్, రఫీ, చారి, రామారావు, ఏలూరి రవి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## ఘనంగా అజయ్ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూన్4(ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కుటుంబ వ్యక్తిగత సహాయకుడు విరివాడ అజయ్ జన్మదిన వేడుకలను శాసనసభ్యురాలు ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,అజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు, మాను కోట ప్రసాద్,ఎన్.ఎస్. యు.ఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు, కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- **రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదన పు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు.రేషన్ షాపులో నిల్వ, ఈ-పాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపా రు.స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.



# విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- పథకం అమలులో అలసత్వం తగదు
- సంబంధిత అధికారులతో పర్యావేక్షణ జరపండి
- డిఆర్ ఓకు వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపురాకపోవడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ.1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్ధపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సింహారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్‌విఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నడిపల్లి కుటుంబానికి మట్టా పరామర్శ



**సత్తుపల్లి జూన్4(ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన నడిపల్లి వెంకటేశ్వరరావు (పెదబాబు) ఇటీవల మృతిచెందినారు. బుధవారం ఆయన దిశదినకర్మకావడంతో రాష్ట్రకాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో దొడ్డ శ్రీనివాసరావు వందనపు సత్యనారాయణ, సూర్యనారాయణ,మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సింగరేణి మేనేజర్ దుర్గాప్రసాద్ రావు సేవల అభినందనీయం

- బదిలీపై వెళ్తున్న మేనేజర్ కు సన్మానం... ఐఎన్టీయూసీ



**సత్తుపల్లి జూన్4(ప్రజా జ్యోతి) :**పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ దుర్గాప్రసాద్ రావు బదిలీపై క్వాలిటీ కొత్తగూడెం రీజియన్ (కార్పొరేట్ ) ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాలతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ మేనేజ ర్ దుర్గాప్రసాద రావు సుమారు 8 సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇన్చార్జిగా, సేఫ్టీ ఆఫీసర్ గా ప్రస్తుతం ఆపరేషన్ మేనేజర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి , ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. ఉద్యోగులతో కలిసిమెలిసి , వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇంచార్జి నుండి ఆపరేషన్ మేనేజర్ గా ప్రమోషన్ వచ్చినప్పటికీ ఉద్యోగులతో కలిసి సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషి చేసేవారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. పనుల పట్ల నిబద్ధత,అంకితభావం ఓర్పు,నేర్పు,క్రమశిక్షణ, నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపా రు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరో హించి సంస్థ ప్రగతికి , కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు అసిస్టెం ట్ ఫిట్ సెక్రటరీలు కోటి,ఐ వి రెడ్డి, సురేష్,కమిటీ నాయకులు రఫీ,కిషన్ రావు, తిరుమల రావు,రమేష్ ,మున్వర్ ఖాన్,రాము,లక్ష్మణ్, మురళి కట్ట కృష్ణ ,లింగ మూర్తి రాజశేఖర్,శేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కొరకే భూభారతి చట్టం

- ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి,తాసిల్దార్ సాంబశివుడు



**కల్లూరు,జూన్ 04(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతుల,భూమి యజమానులసమస్యలను పరిష్కరించేందుకు తీసుకొచ్చారని ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ అన్నారు. భూభారతి చట్టం పై రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం కల్లూరు రైతు వేదికలో తాసిల్దార్ పులి సాంబశివుడు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులో ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో రైతులు వద్ద నుంచి ఫిర్యాదులు,వినతులు స్వీకరిస్తారని తెలిపారు. నదస్సులు అనంతరం ఆన్‌లైన్ లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. 2020 అక్టోబర్ ముందు సాదా బై నామలో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలిస్తున్నట్లు ,ఈ సమస్యలు సాధనకు రెవెన్యూ సదస్సులు అనంతరం పరిష్కార మార్గాలు చూపిస్తామని పేర్కొన్నారు.రైతుల సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వెంటనే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించవచ్చునిఆమె తెలిపారు. కల్లూరు రెవెన్యూ పరిధి నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని దరఖాస్తులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని సౌజన్య పెళ్లికి మంత్రి పొంగులేటి శీనన్న భరోసా

**పాలేరు జూన్ 4 ప్రజా జ్యోతి :**కూసుమంచి మండలంలోని హీరా మాన్ తండా గ్రామానికి చెందిన అజ్మీర మంగు అజ్మీర బుజ్జి ఇద్దరూ భార్యాభర్తలు గతంలో మరణించడం జరిగింది వారి కుమార్తె అయిన అజ్మీర సౌజన్య వివాహం సందర్భముగా కూసుమంచి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని గ్రామ పెద్దల సహకారంతో కలిసి విషయం చెప్పగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు సౌ హృదయంతో అజ్మీర సౌజన్య వివాహానికి ఆర్థిక సాయంతో పాటు పెళ్లి వస్త్రాలను సౌజన్యకి బహుమతిగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం నాయకులు శ్రీనివాస్ రెడ్డి మూడు నాగేశ్వరరావు గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మల్లు నందినీ విక్రమార్క



**బోనకల్,జూన్04,(ప్రజాజ్యోతి):** చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తెలకపల్లి వీరయ్య నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆమె చేతుల మీదుగా ప్రారంభం చేశారు,అంతకు ముందు గ్రామ పొలిమేరలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గత్తం బాలరాజు ఆధ్వర్యంలో నందినీ విక్రమార్కకు ఘన స్వాగతం పలికారు,ఇదే గ్రామంలో నూతనంగా వివాహం చేసుకున్న కొత్త జంట రాహుల్ దంపతులను ఆమె ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,ప్రేమ్ కుమార్,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రఘునాథపాలెం , జూన్ 04 (ప్రజా జ్యోతి):** రఘునాథపాలెం మండల పరిధిలోని చిమ్మపూడి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు.6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నా రు. సంవత్సరాలు ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయంగా పలుకరించుకొని, తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటాపాటలతో రోజంతా ఉల్లాసంగా, ఉత్సా హంగా గడిపారు. విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు వీడియో కాల్స్ ద్వారా ఈ వేడుకలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతంత మాత్రమే సదుపా యాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన డం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

## విద్యుత్ సమస్యలపై వినియోగదారుల అవగహన సదస్సు

**బోనకల్,జూన్ 04,(ప్రజాజ్యోతి):** మండలంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు జూన్ 6వ తేదీన మండలంలోని రావినూతల గ్రామంలో గల రైతు వేదిక ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పరచినట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్.వి వేణుగోపాల చారి తెలిపారు,ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, విద్యుత్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గత బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు సమస్యలు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం. 10:30 ని'ల నుండి 1గంట వరకు స్వీకరించబడునని అన్నారు. కావున వైరా సబ్ డివిజన్ పరిధిలోని వైరా మండలం,బోనకల్ మండలం టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు,కె.రమేష్(మెంబర్ టెక్నికల్)చరణ్ దాస్(మెంబర్ ఫైనాన్స్) ఎం.రామారావు(ఇండిపెండెంట్ మెంబర్)వైరా సబ్ డివిజన్ ఏడిఈ. పి. కిరణ్ కుమార్ సదస్సులను ఉపయోగించుకోవాలని కోరారు.

# ప్రతి కుటుంబాన్ని అండగా ఉంటాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి మండల174 మంది లబ్ధిదారులకు రూ.52,12,500/- లక్షల, నేలకొండపల్లి మండలం 174 మంది లబ్ధిదారులకు రూ.53,76,500/-
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**పాలేరు జూన్ 4 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రూ.1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలం 174 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 52,12,500/_ అలాగే నేలకొండపల్లి మండలం 174 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ 53,76,500/–చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల తహసీల్దార్, నేలకొండపల్లి మండల తహసిల్దార్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



**బోనకల్,జూన్ 04,(ప్రజాజ్యోతి) :** ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం జూన్ 1నుండి జులై 31 వరకు నిర్వహించే రక్తదాన శిబిరాలు,అవగాహన సదస్సులు, తలసే మియా గురించి అవగాహన కల్పించడం, బ్లడ్ గ్రూప్ టెస్ట్ లు ఈ కార్యక్ర మాలు నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన రక్త వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ముజా మ్మిల్ ఖాన్ బుధవారం కలెక్టర్ కార్యాలయం నందు ఆవిష్కరించారు... ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలి అని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్త దానం చేయాలన్నారు,ఆశ్రయ సేవా సొసైటీ చేస్తున్న సేవలను గుర్తించి అభినందించారు. తమ సహకారం ఎల్లప్పుడు వీరి సేవలకు ఉంటుందని అన్నారు, మరెన్నో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఆశ్రయ సేవా సొసైటీ అధ్యక్షుడు ఇరుగు నవీన్,సంస్థ సభ్యులు నంబూరి అక్షయ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ చాలా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, జూన్ 4, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇంటి వద్ద జరిగినటువంటి భూమి పూజ కార్యక్రమానికి హాజరైన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ వారితో పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్, చిమ్మ లింగయ్య, సిరిగద్దె ఉపేందర్, పోలేపొంగు నరసింహారావు, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడులో భూ భారతీ చట్టం అవగాహన సదస్సు

**తిరుమలాయపాలెం, జూన్ 4, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మండల రేవేన్యు శాఖ అధికారుల ఆధ్వర్యంలో భూ భారతీ చట్టం గురించి అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ జి. సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్షణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ జి. సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సును నిర్వహించి స్థానిక ప్రజల రేవేన్యు సమస్యల్ని దరఖాస్తు ద్వారా తిసుకోవడం జరిగిందనీ, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని, బచ్చోడు రేవేన్యు పరిధిలో 95 దరఖాస్తును ప్రజల నుంచి నేరుగా స్వికరించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాధిక, జ్యోష్న, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఈఓ రమేష్, యువజన కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ గుగులోత్ సురేష్ నాయక్, రమేష్,వెంకన్న, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



# బడి శుభ్రత...భోజనంలో నాణ్యత..!

- ఉపాధ్యాయులకు, వంట నిర్వహాకులకు శిక్షణ
- 9,10 తేదిలలో జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు





**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సరైన శిక్షణ లేక చిన్న చిన్న పొరపాట్ల తో పోషకాలు అందకుండా పోతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. వంట, శుభ్రత, వడ్డన తదితర అంశాల పై అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వహకులకు, పాఠశాల ఉపాధ్యాయులకు హైద్రాబాద్ లో ఈ నెల 4,5 తేదిలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఖమ్మం జిల్లా లోని జలగం నగర్, ముష్టికుంట్ల పాఠశాల 'కు చెందిన ఉపాధ్యాయులు. వంట నిర్వహాకులు జిల్లాలోని ఇద్దరు కెజీబీవీఎస్, గురుకుల పాఠశాల కు చెందిన ఇద్దరు చొప్పున పారిశుధ్య కార్మికులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. రెండు రోజుల పాటు వారు –శిక్షణ లో పొందిన అంశాలను జిల్లా స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, వంట నిర్వహాకులు, పారిశుద్ధ్య కార్మికులకు ఈ నెల 9, 10 తేదిలలో వారు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యచరణ ను రూపొందించారు.

రెండు రోజుల పాటు...హైద్రాబాద్ లో హాస్టల్ వసతి లేని పాఠశాలలు నుంచి జిల్లా కు ఇద్దరు ఉన్నత పాఠశాల కు చెందిన ప్రధానోపాధ్యాయులు లేదా సీనియర్ ఉపాధ్యాయులు, ఇరువురు వంట సిబ్బంది కి, వసతి గృహం ఉన్న విద్యా సంస్థల నుంచి ఒక్క అధికారి, ఇరువురు వంట సిబ్బందికి ఈ నెల 4, 5 తేదిలలో విడతల వారీగా ఒక రోజు శిక్షణ ఇస్తారు. జిల్లా స్థాయిలో ఈ నెల 9 తేది లోపు ప్రతీ కాంపెక్స్ పరిధిలో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఒకరు వంట సిబ్బందికి శిక్షణ ఇస్తారు. వీరు ఈనెల 11వ తేది లోపు అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, వంట సిబ్బంది కి నాణ్యమైన భోజనం తయారీ పై శిక్షణ ఇవ్వనున్నారు.

**పోషకాల పై అవగాహన...** బియ్యం పలుమార్లు కడగటం వలన, కూర గాయలు కోసిన తరువాత కడగటం వల్ల ఇందులో ఉండే పోషకాలు, ఖనిజాలు నష్టపోతుండటంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించనున్నారు. గ్రామాలలో లభించే మునగ, తోటకూర, ఆకుకూర, కరివేపాకు, గోంగూర వంటి వాటిని ఎక్కువగా ఉపయోగించాలని సూచించనున్నారు. వంట చేసే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవటంతో పాటు కార్మికుల వ్యక్తిగత శుభ్రత. నీరు, సామాగ్రి, పరిసరాల పరిశుభ్రత. వడ్డన పై శిక్షణ ఇవ్వనున్నారు. వంట–వార్పు సమయంలో మాస్కులు ధరించటం తదితర అంశాలపై శిక్షణ ' ఇవ్వనున్నారని విద్యా శాఖాధికారులు తెలిపారు.

**ఆహార కమిటీలతో పర్యవేక్షణ...**

వంటల తయారీ కి నాణ్యమైన ఆహారం ను అందించేందుకు ఆహార కమిటిలను ఏర్పాటు చేసి...పర్యవేక్షణ ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు తెలిసింది. బిల్లులు ప్రతీ నెలా క్రమం తప్పకుండా చెల్లించేలా కసరత్తు చేస్తుందని సమాచారం. అసంపూర్తి గా ఉన్న వంట గదులు పూర్తి చేయాలని అధికారులు కాంట్రాక్టర్ల పై ఒత్తిడి చేస్తున్నారు. మండల స్థాయి లో స్టీరింగ్ కమిటీలు కూడ వేయాలని....ఆ కమిటీలు ప్రతీ నెలా సమావేశాలు నిర్వహించి నాణ్యతపై చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ ను రూపొందించారు. అందరికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు...ఎస్.సత్యనారాయణ, డీఈఓ, ఖమ్మం. శిక్షణ పొందిన వారితో త్వరలోనే జిల్లా వ్యాప్తంగా 'అన్ని పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పోషకాహారం పై అవగాహన కల్పించనున్నారు. బలవర్ధమైన అహారం అందించేలా చర్యలు తీసుకుంటాం

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి

- మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలం లోని గువ్వలగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే... ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ హమీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ పేదోడికి ఇంటి ని మంజూరు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది నిండు ప్రాణాలు కోల్పోవడం తో తీవ్ర విషాదకరం

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థాని క బెంగుళూరు చిన్నస్వామి స్టేడి యం వద్ద చోటు చేసుకున్న ప్రమా దంలో 11 మంది తమ నిండు ప్రా ణాలు కోల్పోవ డం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఐపీఎల్ ఫైనల్ మ్యాచులో రాయల్ ఛాలెంజ్ బెంగుళూరు (ఆర్సీబీ)జట్టు విజయం సాధించిన సందర్భంగా ర్యాలీ తీస్తుండగా తొక్కిసలాట చోటు చేసుకోవడం, భద్రతా సిబ్బంది క్రికెట్ అభిమానులను అదుపు చేయలేకపోవడంతో 11మంది మృత్యువాత పడడం దురదృష్టకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తొక్కిసలాటలో గాయపడిన వారికి సత్వరమే మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## దేవాలయం పున ప్రతిష్ట మహోత్సవంకు మంత్రికి ఆహ్వానం



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :** మండలం లోని గువ్వలగూడెం లో గంగమ్మ దేవాలయం పున ప్రతిష్ట మహోత్సవం కు రావాలని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అహ్వానించారు. బుధవారం క్యాంపు కార్యాలయం లో కమిటి ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవాలయం, విగ్రహా పున ప్రతిష్ట ఈ నెల 5 నుంచి 8 వరకు జరిగే ఉత్సవాలకు రావాలని కోరారు. దేవాలయం విశిష్టత ను వివరించి. పున ప్రతిష్టకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు, యర్రయ్య. అమరనేని రాము తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏవో తాజుద్దీన్, ఎస్సై వెంకటకృష్ణ



**తల్లాడ, జూన్ 4 (ప్రజా జ్యోతి):** తల్లాడ పట్టణంలో ఉన్న విత్తన దుకాణాలను బుధవారం తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విత్తన దుకాణదారులకు పలు సూచనలు చేశారు. విత్తనాలను అనుమతి ఉన్న కంపెనీ ల నుండి తెచ్చుకోవాలని పేర్కొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రశీదులు తీసుకొని దగ్గర పెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు అమ్మకాలు జరపాలని, సీడ్ యాక్ట్ ప్రకారంగా రిజిస్టర్స్ నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. విత్తనాల్లో తేడా లు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

## గుండెపోటుతో సీసీ మృతి



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :** అప్పటి వరకు పండుగ సంబురంలో కుటుంబ సభ్యులు...బంధువులు, స్నేహితుల మధ్య గడిపి.. ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు... హస్పిటల్ కు తీసుకరాగానే..అ ప్పటి కే గుండె పోటు తో మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న భార్య ఒక్క సారిగా షాక్ కు గురై అపస్మారక స్థితి కి వెళ్లింది... వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆజయ్ తండా కు చెందిన తేజావత్ శ్రీనివాసరావు (40) వైరా మండల సమాఖ్య లోని మండల క్లస్టర్ కో–ఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. భార్య సునీత నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్నారు. మండలం లోని మంగాపురంతండా లో జరిగే ఇంటి ముత్యాలమ్మ తుల్జా భవాని పండుగ కు బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ అందరితో సంతోషంగా గడిపారు. బుధవారం మధ్యాహ్నం. చాతిలో నొప్పిగా ఉందని చెప్పగానే కుటుంబ సభ్యులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకొచ్చారు. కానీ అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. అప్పటి వరకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో గడిపిన శ్రీనివాసరావు మృతి ని తట్టుకోలేకపోయారు. విషయం ను భార్య సునీత కు తెలియటంతో ఒక్కసారిగా షాక్ కు' గురైయ్యారు. ఆమె ను బంధువులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో చేర్పించి ప్రధమ చికిత్స చేయించారు. చాలా సేపటికి కోలుకున్నారు. హస్పిటల్ లో ఒక పక్క భర్త మృతదేహం, మరో పక్క భార్య మంచంలో చికిత్స చేస్తుండటంతో బంధువులు, హస్పిటల్ కు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీరు మున్నీరుగా విలపించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన అన్నారుగూడెం కాంగ్రెస్, నాయకులు

**తల్లాడ, జూన్ 4 (ప్రజా జ్యోతి ) :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గొర్ల సురేష్, సుమలత దంపతుల కుమార్తె ప్రవస్థశ్రీ పుష్పలంకరణ, కుమారుడు యశ్విత్ సిహ్నా పంచకట్టు వేడుక బుధవారం గ్రామంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొర్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, ఇష్టపల్లి శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు.



# గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు





**9 కోట్ల 63 లక్షల రూపాయలతో చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు**

- **కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి**
- **జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన**
- **పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**పాలేరు జూన్ 4 ప్రజా జ్యోతి :** గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో మంగళవారం పర్య టించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపి ణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలా నికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు ఒక కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అ ంద జేశారు. గ ట్టుసింగార ం గ్రామంలో రూ. 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు రూ. 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రూ. 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో రూ. 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట – అశ్వా రావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు.చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే



రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. చెట్లను తొల గించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్సీ వెంకట్ రెడ్డి పంచాయతి రాజ్ డి ఈ వంశీకుమార్, ఆర్ అండ్ బి. ఎస్. సి యాకుబ్, ఆర్ అండ్ బి. ఈ.ఈ. యుగంధర్, ఆర్ అండ్ బి. డి. ఈ. వెంకటరమణ, ఇరిగేషన్ డి.ఈ రత్నకుమారి,విద్యుత్ శాఖ ఏడి కోక్య నాయక్, కూసుమంచి మండల ఏ డి ఏ సరిత, మండల వ్యవసాయ శాఖ అధికారి రామదుగు వాణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసిల్దార్ రవికుమార్ ఎంఈఓ వీరస్వామి, సి డి సి చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి,నెలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్న పూసల సీతారాములు, వైస్ చైర్మన్ సురేష్, నెల కొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మండల మాజీ ఎంపీపీలు బానోత్. శ్రీనివాస నాయక్, జూకూరి గోపాలరావు, రామ సహాయం వెంకట్ రెడ్డి, ఎడవెల్లి ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హాఫీజ్ ఉద్దీన్, మాదాసు ఉపేందర్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఎడవల్లి రామిరెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, లింగారెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, కేశవరెడ్డి,కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మునిగంటి రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, నాయకులు భస్మాచారి భారీ వీరభద్రం, నెల్లూరి వీరభద్రం కంచర్ల పవన్ రెడ్డి కొండ మైపాల్ జర్పుల. శ్రీనివాస్, వీరారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చాట్ల పరశురాం, బానోత్ రవికుమార్ నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## 6 గ్యారంటీలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి...

- **సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ ఇంచార్జ్ బుగ్గవీటి సరళ**



**నేలకొండపల్లి, జూన్ 4 ప్రజా జ్యోతి :** గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలు నిర్మూ లించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుగ్గవీటి సరళ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివైఎఫ్ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర నేడు కూసుమంచి మండలం నుండి సాయంత్రం నేలకొండపల్లి మండలంలోకి ప్రవేశించి మోటాపురం రాజేశ్వరపురం గ్రామాలలో కొనసాగుతుందన్నారు. రేపు ఉదయం తిరిగి రాజేశ్వరపురం నుండి చెన్నారం, మంగ్రాజుపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, అనాసాగరం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం గ్రామాల మీదుగా ముదిగొండ మండలానికి చేరుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఫలితంగా నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగాలు లేక అత్యంత ప్రమాదకర గంజాయి మాదకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాద కద్రవ్యాలు ఆన్లైన్ బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలపై జరిగే పోరాటంలో యువత కదిలి రావాలన్నారు. ఇటీవల రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్సు తక్షణమే చెల్లించాలని, నకిలీ విత్తనాలను అరికట్టి, నాణ్యమైన విత్తనాలను అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక అవకతవకులు చోటు చేసుకున్నాయని పేదలైన అర్హులకు ఇండ్లు మంజూరు చేయకుండా అనర్హులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాబోయే కాలంలో సిపిఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టే సమరశీల పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అను సరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు, స్కీం వర్కర్స్, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నర సింహారావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, మందడపు మురళీకృష్ణ, దేగల వెంక టేశ్వరరావు, దండా సూర్యనారాయణ, పెద్దిరాజు నరసయ్య, ఎడ్ల తిరుపతిరావు, ఏరదేశి నరసింహారావు, కూరపాటి ప్రసాద్, రాసాల నవీన్, దుగ్గి నరసింహారావు, బలుసు ప్రమీల, సామల మల్లికార్జునరావు పాల్గొన్నారు.